క్లుప్తంగా

అంజన్నకు ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో పంచముఖ ఆంజనేయస్వామి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి గంధ సింధూరం, తమలపాకులతో అర్చనలు, అష్టోత్తరనామ పూజలు చేయించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు రమణ గురుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శివ కుటుంబానికి సాయం



శివకు ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు

పెనుగొండ: అనారోగ్యంతో బాధపడుతూ, నిలువ నీడ లేక అల్లాడుతూ పెనుగొండ బస్టాండ్‌లో కటికనేలపై పడిఉన్న చెరుకువాడకు చెందిన మండా శివ కుటుంబానికి పెనుగొండ దాతలు ఆపన్న హస్తం అందించారు. మండా శివ ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలుకావడంతో కనీసం ఇంటి అద్దె కట్టలేని స్థితి, తిండి లేక తల్లి భార్యతో కలిసి గత నాలుగు రోజులుగా బస్టాండ్‌లోనే పడి ఉన్నాడు. దీంతో స్పందించిన ప్రముఖ వ్యాపారి నాడు కోటేశ్వరరావు(కోటి) రూ.20 వేలు, దుప్పనపూడి వెంకన్నబాబు మిత్ర బృందం రూ.ఆరు వేలు, నక్కా వేద వ్యాస శాస్త్రి స్నేహితుల బృందం, 16వ వార్డు సభ్యుడు చిట్నీడి రామస్వామి, ఆటో యూనియన్ కొంత మేర ఆర్థిక సహాకారాన్ని అందించారు. మరింత మంది దాతలు సహకరించి మండా శివ వైద్యానికి సహకరించాలని కుటుంబ సభ్యులు, స్నేహితులు విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



నరసాపురంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నరసాపురం రూరల్: న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో నరసాపురం కోర్టు వద్ద న్యాయవాదులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐఏఎల్ నాయకుడు నెక్కంటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ న్యాయవాద రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, న్యాయవాదులకు ప్రత్యేక నిధులుమంజూరు చేయాలని కోరారు. డెత్ బెనిఫిట్ రూ.10 లక్షలు ఇవ్వాలని, 35 సంవత్సరాలు దాటిన వారందరికీ వెల్ఫేర్ ఫండ్ కట్టుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశ బూరు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కానూరి బుజ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్యనాయుడు, పోలిశెట్టి బాబ్జి, చేగొండి బాలాజీ, అమరేశ్వర్, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమకు ప్రతిరూపం క్రైస్తవ్యం



సమావేశంలో మాట్లాడుతున్న పీటర్ పుట్ట

పెనుగొండ: ప్రేమకు ప్రతిరూపమే క్రైస్తవ్యమని ఎఫ్ఎఫ్‌సీఐ జాతీయ అధ్యక్షుడు పీటర్ పుట్ట అన్నారు. మంగళవారం చెరుకువాడ చర్చిలో నిర్వహించిన ఎఫ్ఎఫ్ సీఐ మండల సమావేశంలో పాల్గొన్నారు. ఐక్యతతో హక్కులు పరిరక్షించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాఅన్నారు. ఇటీవల చర్చిలు, పాస్టర్లపై దాడులు పెరిగాయన్నారు. మైనార్టీ కమిషన్, కార్పొరేషన్‌ల్లో నామినేటెడ్ పోస్టుల్లో అర్హులైన క్రైస్తవులన నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే మోషయ్య, కే మునయ్య, ఎం సుధాకర్,నల్లిమిల్లి విజయరాజు

రేపు రేబిస్ వ్యాక్సినేషన్

నరసాపురం రూరల్: జోనోసిస్ డే నేపథ్యంలో గురువారం పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాను వేస్తామని ఏడీఏ డాక్టర్ వై.సుధాకర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసాపురం పట్టణంలోని ఏరియా పశు వైద్యశాల ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే జగనన్న లక్ష్యం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



ఓడూరులో లబ్ధిదారుడికి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డును అందజేస్తున్న చెరుకువాడ శ్రీరంగనాథరాజు, షర్మిలారెడ్డి



ఏనుగువానిలంకలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పెనుమంట్ర: గాంధీజ కలలు కన్న గ్రామస్వరాజ్య లక్ష్యసాధన, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, మాజీ మంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఓడూరు, నెలమూరు గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు బుర్రా రవికుమార్, కుచ్చర్లపాటి మంగతాయారు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయనివిధంగా గడపగడపకు అధికారులను తీసుకువెళ్లి తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు సురక్ష పథకాన్ని రూపొందించారన్నారు. ఈ సభల్లో 11 రకాల ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులు కనీస సర్వీసు ట్యాక్స్ కూడా చెల్లించకుండా ఉచితంగా పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. మరో ముఖ్య అతిథి రుడా ఛైర్ పర్సన్, నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో రాజకీయ నాయకులు ఓట్లు అడగడానికి మాత్రమే ఇంటికి వచ్చేవారని జగనన్న పాలనలో ఎప్పటికప్పుడు పాలకులు గడపగడపకు వెళ్లి ప్రజలు యోగక్షేమాలను తెలుసుకుని వారి సమస్యలను సకాలంలో పరిష్కరించే దిశగా ప్రభుత్వ విధానాల్లో జగనన్న నూతన ఒరవడిని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో ఓడూరులో 419, నెలమూరులో 395 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు), వైస్ ఎంపీపీ ఈదిఅనిత ప్రవీణ్, ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి, ఉప సర్పంచ్‌లు ఇందుకూరి సాయిరాజు, కోయే మోహన్‌రావు, గ్రామ కమిటీ కన్వీనర్లు కుచ్చర్లపాటి వెంకటపతిరాజు, నాగరాజు వెంకటరామరాజు, మల్లిపూడి సూరిబాబు, చేకూరి శివరామ ఫణికుమార్‌వర్మ,చిలువూరి హరివెంకట ప్రసాదరాజు, తహసీల్దార్ అశోక్‌వర్మ, ఎంపీడీవో పూర్ణబాబ్జి తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ క్షణం ప్రతీ ఆలోచనా మహిళల సంక్షేమం కోసమేనని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆచంట మండలం శేషమ్మ చెరువు, పెనుగొండ మండలంలో మునమర్రు, వడలిలో జగనన్న సురక్ష నిర్వహించి ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, కౌలు రైతు కార్డులు అందించారు. ఈ సందర్భంగా మునమర్రులో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పెనుగొండ, ఆచంట ఏఎంసీ ఛైర్మన్‌లు వెలగల వెంకట రమణ(మిస్సీ), చిల్లే లావణ్య, సర్పంచ్‌లు జక్కంశెట్టి శ్రీరాములు, తోట నాగరత్నం, కాసాని విజయలక్ష్మీ, ఎంపీటీసీలు రెడ్డి గణేష్, చిటికెన దుర్గ బాబీ, పార్టీ నాయకులు దంపనబోయిన బాబూరావు, అలీ, సింహాద్రి అప్పన్న, కాసాని శ్రీనివాసరావు, కాసాని పెద్దిరాజు, జక్కంశెట్టి శివ పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు-2, గుమ్మలూరు-1 సచివాలయాల వద్ద మంగళవారం 'జగనన్న సురక్ష' సభలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో ఆయనతో పాటు నియోజకవర్గ పరిశీలకురాలు, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్‌లు పాల్గొని లబ్ధిదారులకు కొత్తగా మంజూరుచేసిన ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శెట్టిబత్తుల సువర్ణరాజు, గొట్టుముక్కల సోనియారమేష్, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు, వైస్ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఎంపీటీసీ సభ్యులు పోడూరి నాగరాజారావు, పోతాబత్తుల లక్ష్మిదుర్గ, అంబటి సుధాకర్, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

యలమంచిలి: రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. ఏనుగువానిలంక గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా కుల, మత, వర్గ, పార్టీ, రాజకీయ విభేదాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత జగనన్నది అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కౌలు కార్డులు, లబ్ధిదారులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ ఈద ప్రమీల, నాయకులు మేశం రామాంజనేయులు, మల్లుల కొండ, ఉల్లంపర్తి జాన్, దిడ్ల రాజబాబు, బళ్ల నాగేశ్వరరావు, కాకుమళ్ల ఆంజనేయులు, పాలపర్తి ఇమ్మానుయేలు, మేశం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికీ సంక్షేమ పథకం అందాలన్నదే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో 7,8,9,10 వార్డులకు సంబంధించి 3,4 వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏమైన కొన్ని టెక్నికల్ ఇబ్బందులు వల్ల అర్హులైన లబ్ధిదారులకు పరిష్కారం కాని సమస్యలు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించడం సురక్ష పథకం ముఖ్యఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, జెసిఎస్ కన్వీనర్ మద్దాల వాసు, వార్డు వైసిపి నాయకులు బండి రమేష్, దొమ్మేటి వెంకట్రావు, రుంకాని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో

నరసాపురం రూరల్: ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష అని ఛైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. పట్టణంలోని భూపతివారి వీధి, రుస్తుంబాద ప్రాంతాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆమె పాల్గొని అర్హులైన వారందరికీ ఆయన చేతుల మీదుగా ఆదాయ, కుల, వివాహ, ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమాల్లో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నాని, బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సేవలు

నరసాపురం రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని తహసీల్దార్ ఫాజిల్ అన్నారు. మంగళవారం నరసాపురం మండలం మల్లవరం గ్రామ సచివాయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్హులైన వారందరికీ కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, కౌలురైతు కార్డులు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు సంధి సుజాత, గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు ఇంజేటి మేరీరత్నం, పులఖండం మాధవరావు, ఏలూరి సతీష్, గుడిపూడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కె.బేతపూడి నిర్వహించిన జగనన్న సురక్ష సభలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కారాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 610 వివిధ ధ్రువీకరణ పత్రాలు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్ కెనడీ, ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, సర్పంచ్ బెల్లపు శ్రీరోజారాణి, జవ్వాది కృష్ణ హనుమంతు, కొత్తపల్లి కాశీవిశ్వనాథం పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి కోరారు. మంగళవారం మొగల్తూరు 2 సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 273 కుల ధ్రువీకరణ పత్రాలు, 248 ఆదాయ ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, వార్డు సభ్యురాలు పొన్నపల్లి లక్ష్మి, ఎంపీడీవో వి.బాబ్జిరాజు, డీటీ నరేష్, హౌసింగ్ ఏఈ ఫణీంద్ర, కార్యదర్శి జయరాజు తదితరులు పాల్గొన్నారు. పేరుపాలెం సౌత్ 1 సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో 496 కుల ధ్రువీకరణ పత్రాలు, 454 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, మండల పరిషత్ ప్రత్యేకాధికారి విజయలక్ష్మి తహసీల్దార్ జి.అనితా కుమారి, ఈవోపీఆర్డీ నవీన్ కిరణ, ఏఈ రహీమ్, కార్యదర్శి గంగన్న, నాయకులు కర్రి ఏసుబాబు, కొల్లాబత్తుల రవికుమార్, పోతుల రమేష్ పాల్గొన్నారు.



శేషమ్మ చెరువులో కౌలు రైతు కార్డును అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



గుమ్మలూరులో మాట్లాడుతున్న మేడపాటి షర్మిలారెడ్డి



జగనన్న సురక్షలో లబ్ధిదారునికి ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



మొగల్తూరులో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న నాయకులు

పిల్లల చదువు బాధ్యత జగనన్నదే



యలమంచిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

యలమంచిలి: రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ చదువు బాధ్యత ముఖ్యమంత్రి జగనన్న తీసుకుంటున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. యలమంచిలి గ్రామంలోని తాళ్లూరి నారాయణ స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన అమ్మ ఒడి 4వ విడత సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చారన్నారు. మధ్యాహ్న భోజన పథకంలోని మెనూ సమూలంగా మార్చి జగనన్న గోరు ముద్ద పేరిట ప్రతి విద్యార్థి సమగ్ర ఎదుగుదలకు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తున్నారన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి తల్లికి రూ.15 ఇస్తున్నారన్నారు. ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెన ఇలా అనేక పథకాలను అమలు చేస్తూ పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బంగారుబాట వేస్తున్నారన్నారు. ఎంఈఓ కనుమూరు రామకృష్ణంరాజు మాట్లాడుతూ అమ్మ ఒడి నాలుగవ విడతలో మండలంలోని సుమారు 5600 మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో రూ.7.51 కోట్లు జమయినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ చివటపు నాగేశ్వరరావు, ఆర్యపేట సర్పంచ్ మేడిది విజయ జ్ఞానమణి వైఎస్సార్ సీపీ నాయకులు ఉచ్చుల స్టాలిన్, ముదునూరి రంగరాజు, వీరా ఉమాశంకర్, కల్యాణం గంగాధరరావు, బొక్కా సురేష్, దొంగ విజయ్‌కుమార్ స్థానిక హైస్కూల్ హెచ్ఎం చింతా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన రంగాకు ఘన నివాళి



రంగా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి దివంగత నేత వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక మారుతి సెంటర్ వద్ద మోహన రంగా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా నిత్యం పేద ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేసిన నాయకుడని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా నిరాహారదీక్ష చేపట్టారన్నారు. కొన్ని దుష్టశక్తులు నాడు నిరాహార దీక్షలో ఉన్న రంగాను అన్యాయంగా పొట్టనపెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, రాష్ట్ర కార్యదర్శి కుమార దత్తాత్రేయ వర్మ, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, ముచ్చర్ల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యంపై అవగాహన అవసరం

పాలకొల్లు సెంట్రల్: మన పూర్వీకులు వనమూలికలతో వ్యాధులను ఎలా తగ్గించుకున్నారో? అలా కొన్ని వ్యాధులకు ఇంట్లోనే ప్రకృతి వైద్యం ఉంటుందని వాటిపై అవగాహన చేసుకోవాలని ఆయుష్ డాక్టర్ జి.భవానీప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అద్దాల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యంపై ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ ఇంట్లోనే కొన్ని ప్రకృతి సిద్ధమైన వనమూలికలు ఉంటాయని వాటి ద్వారా దీర్ఘకాలిక రోగాలను సైతం తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, కె. ప్రబాకర్, పిహెచ్ఎన్‌పి ఎలిజిబెత్, సూపర్‌వైజర్లు ఎస్కే అమలేశ్వరరావు, డి కమల, పి వెంకటస్వామి పాల్గొన్నారు.

త్యాగధనుడు అల్లూరి సీతారామరాజు



ఓడూరులో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీరంగనాథరాజు



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పెనుమంట్ర: దేశస్వాతంత్ర్యం కోసం మన్యం ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు త్యాగధన్యుడని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఓడూరు, నెలమూరు గ్రామా ల్లోని సచివాలయాల వద్ద ఉన్న అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నతనంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అల్లూరి నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జీవితచరిత్రను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మార్టేరు వ్యవసాయ పరిశోధనాస్థానం సహ సంచాలకులు డాక్టర్ ఎం భరత్‌లక్ష్మి అన్నారు. మంగళవారం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అల్లూరి జయంతిని నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామభద్రరాజు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అహింసా మార్గాన్ని ఎంచుకుంటే అల్లూరి సీతారామరాజు విప్లవ మార్గాన్ని ఎంచుకున్నారని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, చింతలపూడి వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, రాష్ట్ర కార్యదర్శి కుమార దత్తాత్రేయ వర్మ, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, డీటీడీసీ బాబు తదితరులు పాల్గొన్నారు. భావి తరాలకు అల్లూరి సీతారామరాజు సేవలు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్షత్రియ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గొట్టుముక్కల భాస్కరవర్మ అన్నారు. ఆదివారం పాలకొల్లు క్షత్రియ కల్యాణ మండపంలో క్షత్రియ సంక్షేమ పరిషత్, అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాతూరి రామాంజనేయరాజు, కేవీ కృష్ణవర్మ, కేఎస్వీఎస్ వర్మ, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, కలిదిండి రామరాజు, కనుమూరి వెంకట రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

నరసాపురంలో...

నరసాపురం రూరల్: యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అన్నారు. పట్టణంలోని టేలర్ హైస్కూల్ ఆవరణలోని విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఫాజిల్, సీతామహాలక్ష్మి, యశోధ, విజయ్, రమణ, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, దొంగ కుమార్, ఉన్నమట్ల కబర్ది, నాగరాజు బద్రిరాజు, బోడ కనకరాజు, కొణిజేటి గుప్త, కొల్లి కొండ ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ ఉద్యమ సూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. మంగళవారం అల్లూరి ఇలపర్రులో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: మన్యం ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చి వారితో కలిసి బ్రిటీష్ ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ నేరేడుమిల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స జల దుర్గా వర ప్రసాదరాజు (బుజ్జిరాజు) అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నేరేడుమిల్లి గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి మంగళవారం బుజ్జిరాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉప సర్పంచ్ శిరిగినీడి పెద్దిరాజు అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు బుద్దరాజు నీలాద్రిరాజు పాల్గొన్నారు. అలాగే చించినాడ బైపాస్ రోడ్డులో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మంగళవారం యూటీఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంతం రామ్మూర్తినాయుడు, డి.పద్మావతి, వి.జగ్గారావు, గుత్తిందీవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.